ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధన ను యువ సివిల్ సర్వెంట్లు ముందుండి నడిపించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు.

2. రాష్ట్రపతి భవన్‌లో ఈ సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులను ప్రదానం చేశారు.

3. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది రుతుపవనాలు బలహీనపడే అవకాశం ఉందని , దీనిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

4. ఖతార్‌లో జరిగిన ఒక పేలుడు ఘటనలో 12 మంది భారతీయులు మరణించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ధృవీకరించింది.

**PM : NAGRIK DEVO BHAVA**

న్యూఢిల్లీలో ఈ రోజు వివిధ మంత్రిత్వ శాఖలు , విభాగాలలో అసిస్టెంట్ సెక్రటరీలుగా నియమితులైన 2024 బ్యాచ్‌కు చెందిన 183 మంది ఐఏఎస్ ట్రైనీ ఆఫీసర్లతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన పాలనలో పౌరుల అవసరాలకే అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనను యువ సివిల్ సర్వెంట్లు ముందుండి నడిపించాలని కోరారు. ఏదైనా ఒక శాఖకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రభుత్వంలోని అన్ని విభాగాలు కలిసికట్టుగా పనిచేసే విధానం

అవసరమని ప్రధాని స్పష్టం చేశారు. పెద్ద పెద్ద అభివృద్ధి సవాళ్లను విడివిడిగా పరిష్కరించలేమని, విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉంటేనే శాశ్వత ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు. రాబోయే దశాబ్దాలలో తీసుకునే ప్రతి పరిపాలనా నిర్ణయం 'వికసిత్ భారత్' నిర్మాణానికి దోహదపడాలన్నారు. ప్రస్తుతం దేశ ప్రాధాన్యతలలో ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా , ఉత్పాదక రంగ వృద్ధి , ఇంధన భద్రత , యువతకు అవకాశాలు కల్పించడం వంటివి కీలకమని అన్నారు. గత దశాబ్ద కాలంలో పరిపాలన అనేది కేవలం 'ప్రక్రియల' చుట్టూ కాకుండా, 'ఫలితాల' ఆధారంగా సాగుతూ విప్లవాత్మక మార్పులు సాధించిందని ప్రధాని గుర్తుచేశారు. దేశ నిర్మాణంలో మహిళల పాత్ర పెరుగుతోందని, ప్రస్తుత ఐఏఎస్ బ్యాచ్‌లో 40 శాతానికి పైగా మహిళా అధికారులు ఉండటం విశేషమని చెప్పారు. యువ అధికారులు తాము పొందే పదవులను బట్టి కాకుండా , సాధించిన ఫలితాలను బట్టి సంతృప్తిని పొందాలని , దేశ ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లడంలో వీరి శక్తిసామర్థ్యాలు కీలక పాత్ర పోషిస్తాయని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

**NSD**

**EVE PADMA AWARDS – EARLY**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన రెండవ పౌర పురస్కార వేడుకలో పద్మ అవార్డులను ప్రదానం చేశారు. దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారాలైన ఈ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు విభాగాలుగా అందజేస్తారు. ఈ వేడుకలో ప్రముఖ జర్నలిస్ట్ పి. నారాయణన్‌కు సాహిత్య , విద్యా రంగంలో, అలాగే మాజీ న్యాయమూర్తి కె.టి. థామస్‌కు సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలకు గానూ **పద్మ విభూషణ్** పురస్కారాలను అందజేశారు. మాజీ టెన్నిస్ క్రీడాకారుడు విజయ్ అమృత్‌రాజ్ , ప్రముఖ నటుడు మమ్ముట్టి , ప్రముఖ నేపథ్య గాయని అల్కా యాగ్నిక్ - **పద్మ భూషణ్** అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం మొత్తం 131 పద్మ అవార్డులను ప్రకటించింది. ఇందులో ఐదు పద్మ విభూషణ్ , 13 పద్మ భూషణ్ , 113 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. కళలు , సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ,

ప్రజా వ్యవహారాలు , వాణిజ్యం, పరిశ్రమల వంటి వివిధ రంగాలలో అసాధారణ , విశిష్ట విజయాలు సాధించిన వారికి గుర్తింపుగా ఈ అవార్డులను అందజేస్తారు.

**NSD**

## VANDE MATARAM CAMPS

కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వ శాఖ 'మై భారత్ ' ద్వారా దేశవ్యాప్తంగా వందేమాతరం క్యాంపులను నిర్వహించనుంది. యువతలో దేశం పట్ల రాజ్యాంగ, ప్రజాస్వామ్య సంప్రదాయాలపై అవగాహనను పెంపొందించడంతో పాటు , సాంస్కృతిక విశ్వాసాన్ని , పౌర బాధ్యతలను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఎంపిక చేసిన జిల్లాల్లో మొత్తం 20 క్యాంపులను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి క్యాంపులో 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల 150 మంది యువకులు పాల్గొంటారు. ప్రతి క్యాంపులో ఆరు రాష్ట్రాల నుండి ప్రాతినిధ్యం ఉంటుంది, ఇందులో ఈశాన్య రాష్ట్రాల యువత భాగస్వామ్యం తప్పనిసరి. అలాగే , పాల్గొనేవారిలో కనీసం 50 శాతం మంది మహిళలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారు ఉండాలని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రముఖ రచయిత బంకిం చంద్ర ఛటర్జీ జయంతిని పురస్కరించుకుని, మొదటి క్యాంపు రేపటి నుండి ఈనెల చివరి వరకు పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో జరగనుంది. ఈ క్యాంపుల ద్వారా దేశ వ్యాప్తంగా సుమారు 3 వేల మంది యువతకు లబ్ధి చేకూరుతుందని క్రీడల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

### SHIVRAJ- MONSOON PREPAREDNESS

ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది రుతుపవనాలు బలహీనపడే అవకాశం ఉందని , దీనిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలో ఇప్పటి వరకు దాదాపు 43 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని , జూలై నెలలో కూడా రుతుపవనాలు బలహీనంగానే ఉండే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. సాధారణం కంటే తక్కువ వర్షపాతం వల్ల దేశవ్యాప్తంగా సుమారు 315 జిల్లాలు ప్రభావితం కావొచ్చని, ఇందులో సాగునీటి సౌకర్యాలు చాలా పరిమితంగా ఉన్న 111 అత్యంత

ప్రాధాన్యత కలిగిన జిల్లాలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. కఠిన పరిస్థితులను తట్టుకుని, తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు , చిరుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహించాలని రాష్ట్రాలకు సూచించినట్లు మంత్రి తెలిపారు. శాస్త్రీయ విధానాలు , సకాలంలో పంటల ప్రణాళిక , జిల్లా స్థాయి ముందస్తు సంసిద్ధతను రాష్ట్రాల సమన్వయంతో బలోపేతం చేస్తున్నామన్నారు. రైతులకు సకాలంలో మార్గదర్శకత్వం అందించడానికి కృషి విజ్ఞాన కేంద్రాలు , వ్యవసాయ విభాగాలు, ఎస్ఎమ్ఎస్, వాట్సాప్, కాల్ సెంటర్లు , రేడియో, టీవీ, సోషల్ మీడియాలను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు.

బైట్ ... శివరాజ్ సింగ్

**NSD**

**REV. INDIA – MONGOLIA**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు మంగోలియా విదేశాంగ మంత్రి బ్యాట్ సెట్సెగ్, పరిశ్రమలు, గనుల శాఖ మంత్రి గొంగోర్ దామ్ దిన్యామ్ లతో కలిసి 'మంగోల్ రిఫైనరీ ప్రాజెక్ట్' నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. భారత్-మంగోలియా స్నేహబంధానికి ప్రతీకగా నిలిచే ఈ ప్రాజెక్టు పనులు స్థిరంగా , వేగంగా పురోగమిస్తున్నాయని జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ప్రాజెక్టులో భాగస్వాములైన వివిధ బృందాలతో కలిసి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. అనంతరం , మంగోలియా మంత్రి బట్టుమూర్ ఇంఖ్‌బయార్‌తో డాక్టర్ జైశంకర్ సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారంతో పాటు గనులు , ఇంధనం, సాంకేతికత, మానవ వనరుల రంగాలలో కొత్త అవకాశాలపై విస్తృతంగా చర్చించారు.

**NSD**

**REV MEA BRIEFING**

ఖతార్‌లో జరిగిన ఒక పేలుడు ఘటనలో 12 మంది భారతీయులు మరణించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... ఈ ప్రమాదంలో మొత్తం 66 మంది గాయపడ్డారని, ప్రస్తుతం వారికి అక్కడ వైద్య చికిత్స అందుతోందని

వెల్లడించారు. మృతుల భౌతిక కాయాలను స్వదేశానికి తీసుకురావడానికి ఖతార్ ప్రభుత్వంతో భారత్ సమన్వయం చేసుకుంటోందని చెప్పారు.

**RANDHIR-JAISHWAL--QATAR**

అదేవిధంగా, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని పరిస్థితిపై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ... పాక్ తన సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు . అక్కడ జరుగుతున్న నిరసనలు పాక్ దశాబ్దాల ఆర్థిక దోపిడీ, అణచివేతకు నిదర్శనమని జైస్వాల్ స్పష్టం చేశారు.

**NSD**

**IMD WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు రేపటి వరకు బలమైన ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉడడంతో భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్ ' జారీ చేసింది. ఈరోజు ఢిల్లీలో భారీ వర్షం , దుమ్ము తుఫాను , ఈదురుగాలులతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాబోయే రెండు మూడు రోజుల్లో అస్సాం, మేఘాలయ, కర్ణాటక, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది . అలాగే రేపటి వరకు అండమాన్ నికోబార్ దీవులు , ఆంధ్రప్రదేశ్, బీహార్, జమ్మూ కాశ్మీర్ , లడఖ్, జార్ఖండ్, కేరళ, మాహె, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, కొంకణ్, గోవా, పంజాబ్, ఉత్తరాఖండ్ ప్రాంతాలలో ఉరుములు , మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

**NSD**

**TAPAN:: NAVNEET EP-I 23.06.2026**

**PM : NAGRIK DEVO BHAVA**

Prime Minister Narendra Modi has stresseed on 'Nagrik Devo Bhava' and urged officers to keep citizens at the centre of Governance. Interacting with 183 Officer Trainees of IAS 2024 batch who have been attached as Assistant Secretaries in various Ministries and Departments in New Delhi today Mr. Modi called upon young civil servants to lead India’s journey towards Viksit Bharat@2047.

The Prime Minister urged the young civil servants to dedicate themselves to nation-building with a strong sense of purpose, innovation,

and citizen-centric governance. Calling for a whole-of-government approach, Mr. Modi stressed that major developmental challenges cannot be solved in silos. He further noted that effective coordination across departments is essential for achieving meaningful and lasting outcomes.

Highlighting the vision of Viksit Bharat 2047, the Prime Minister noted that every policy and administrative decision over the coming decades must contribute towards building a developed India. He stressed that India's priorities today include Aatmanirbhar Bharat, Make in India, manufacturing growth, energy security, and creating opportunities for youth.

Mr. Modi underlined the transformation in governance over the last decade, noting that administration has moved from a process-centric model to a result-oriented approach. The Prime Minister also highlighted the growing role of women in nation-building, noting that more than 40 percent of the current batch comprises women officers.

Mr Modi urged the young officers to constantly evaluate their contribution towards nation-building and derive satisfaction not from positions held, but from measurable outcomes achieved. He expressed confidence that their energy, talent, and dedication would play a pivotal role in taking India's development journey to new heights.

**TAPAN EP I 23.6.26**

**EVE PADMA AWARDS - EARLY**

President Droupadi Murmu presented the Padma Awards at the second Civil Investiture Ceremony at Rashtrapati Bhavan this evening. Padma Awards - one of the highest civilian awards of the country, are conferred in three categories - Padma Vibhushan, Padma Bhushan and Padma Shri. Journalist P. Narayanan was awarded the Padma Vibhushan in the category of Literature and Education and former judge KT Tomas was given the Padma Vibhushan in social work. Former tennis player Vijay Amritraj, actor Mammootty, and playback singer Alka Yagnik received the Padma Bhushan award. This year, the Government had announced a total of 131 Padma Awards. These include five Padma Vibhushan, 13 Padma Bhushan, and 113 Padma Shri awards. The Padma Awards, namely, Padma Vibhushan, Padma Bhushan and Padma Shri, are amongst the highest civilian awards of the country. Instituted in 1954, these Awards are announced on the occasion of the Republic Day every year. The Award seeks to recognize work of

distinction and is given for distinguished and exceptional achievements in various fields and disciplines, including Art, Literature, Education, Sports, Medicine, Social Work, Science and Engineering, Public Affairs and Trade and Industry.

**<><>Suparna/1733 hrs**

**TAPAN EP-I 23-06-2026**

**REV MEA BRIEFING**

The Ministry of External Affairs today informed that ten Indian flagged vessels are still in the Persian Gulf region. Addressing media in New Delhi this afternoon, Ministry spokesperson Randhir Jaiswal said that since the signing of MoU between the US and Iran on the 17th of June, eleven India bound vessels have transited through the Strait of Hormuz. The vessels include 3 Indian-flagged Crude Oil Tankers, each carrying over 2 lakh 85 thousand MT crude oil, one foreign flagged LPG carrier, one foreign flagged Crude Oil Tanker and six foreign-flagged Bulk Carriers, carrying fertilizer cargo. He hoped that the remaining India flagged vessels would also be able to cross the Strait of Hormuz soon.

**(S/B RANDHIR JAISWAL)**

On Qatar's explosion, Mr Jaiswal said that 12 Indian citizens were killed in the explosion. He said that a total of 66 people were injured in the incident and are currently receiving medical treatment. Mr Jiaswal said, India is coordinating closely with the government of Qatar to expedite procedures related to the repatriation of the mortal remains of the deceased.

**(S/B RANDHIR JAISWAL)**

Responding to the comments made by Pakistani Defence Minister Khawaja Asif on the situation in Pakistan occupied Kashmir, the spokesperson said such remarks are desperate attempts by the neighbouring country to cover-up its own failings and deflect attention away from its human rights abuses. He said New Delhi categorically rejects these fabricated claims with the contempt they deserve. He stressed that the ongoing protests in PoK are a direct consequence of Pakistan’s decades-long policy of systemic economic exploitation, denial of fundamental rights, and administrative oppression in areas under its illegal and forcible occupation. He pointed out that the Pakistani state has responded with extreme police brutality, blocking of essential supplies and medicines, internet blackouts, and use of lethal force against unarmed civilians. He expressed hope that the international

community will hold Pakistan accountable for its misdeeds and abuses.

On BRICS National Security Advisor's meeting, Mr Jaiswal informed that NSA Ajit Doval held bilateral meetings yesterday with his counterparts from Iran, Ethiopia, China, Brasil, and South Africa. He said, during the meeting the discussions were focused on enhancing cooperation among member countries in addressing non traditional security challenges and strengthening collective response to emerging global threats.

On India-UAE defence partnership, the spokesperson said India's relationship with UAE in recent several years has seen a major upswing, in which the defence partnership also plays an important role.

Responding to another query, Mr Jaiswal said there are reports from Bangladesh regarding acts of desecration involving deities and their images, which have sparked protests. He said India expects the Bangladeshi government to curb the extremists there and guarantee the safety of the minority community. **<><><>**

**SUPARNA/AKSHIT/1718 HRS**

**TAPAN EP-I 23.06.2026**

**REV. INDIA - MONGOLIA**

External Affairs Minister Dr S Jaishankar today visited the construction site of the Mongol Refinery Project with Foreign Minister of Mongolia Battsetseg Batmunkh and Industry and Mining Minister Gongor Damdinnyam. In a social media post, Dr Jaishankar said that the India and Mongolia friendship project is making steady progress. He also reviewed the status of works under implementation with the various teams involved. The External Affairs Minister interacted with Indian and Mongolian workforce at the project site. He thanked them for their dedication and commitment in realising such a major project under challenging conditions.

The External Affairs Minister also met the Minister and Chief Cabinet Secretary of Mongolia Battumur Enkhbayar. During the meeting, they both discussed the bilateral cooperation of both the nations including new avenues in mining, energy, technology and Human resources.

**<><>SUPARNA/NITIKA/SHIVANG/1738 HRS**

**TAPAN EP-I 23.06.2026**

**SHIVRAJ- MONSOON PREPAREDNESS**

Agriculture and Farmers Welfare Minister, Shivraj Singh Chouhan today said that the government is making advance preparations to help farmers

deal with the possible impact of a weak monsoon caused by El Niño. Addressing a press conference in New Delhi, Mr Chouhan said that the country had so far seen around 43 percent less rainfall and that the monsoon was expected to remain weak in July too. He noted that around 315 districts could be affected by below-normal rainfall, including 111 high-priority districts with very limited irrigation. Mr Chouhan said that states have been advised to promote crops like pulses, coarse grains, and oilseeds, which require less water and can still perform well under difficult conditions. He said, scientific protocols, timely crop planning, and district-level preparedness were being strengthened in coordination with the states. Mr Chouhan added that Krishi Vigyan Kendras, agromet units, and other advisory channels such as SMS, WhatsApp, call centres, radio, television, and social media were being used to ensure that farmers receive timely guidance. The Minister also said that monitoring cells and weather watch groups had been set up in Delhi to review real-time data and feedback. He added that states had been asked to establish control rooms and appoint nodal officers for better coordination.

**BYTE- SHIVRAJ SINGH CHAOUHAN**

He said that special attention was being given to fodder availability for livestock, wider coverage under crop insurance, and the speedy issuance of Kisan Credit Cards for farmers. He noted that these steps would help reduce losses if crops are damaged due to insufficient rainfall. The Minister further said that contingency plans had already been prepared for the affected districts, with a focus on alternative crops, short-duration varieties, crop diversification, and better use of available water resources such as ponds, reservoirs, check dams, farm ponds, and other water conservation structures. **<><>ARZOO/BISHAL/1619 HRS**

**TAPAN EP-I 23.06.2026**

**VANDE MATARAM CAMPS**

The Ministry of Youth Affairs and Sports, through MY Bharat initiative, will organise Vande Mataram Camps across the country. The initiative seeks to provide young people with opportunities to deepen their understanding of India's constitutional and democratic traditions while promoting cultural confidence and civic responsibility. The initiative will comprise 20 camps across identified districts, with each camp hosting 150 youth participants

aged 15 to 29 years. Participants from six States will take part in each camp, with mandatory representation from the Northeast. The Ministry also noted that at least 50 per cent of the participants will be women and members of socially disadvantaged sections. The first camp will be held in Kolkata, West Bengal, from tomorrow till the end of this month, coinciding with the birth anniversary of Bankim Chandra Chatterjee. The Ministry of Youth Affairs and Sports said that the camps will cover around three thousand youth and will focus on themes such as constitutional values, cultural exchange, leadership development and awareness about flagship government schemes.

**<><><> VISHNU/NITIKA/1804 HRS**

**TAPAN EP I 23.6.26**

**IMD WEATHER**

The India Meteorological Department, IMD has issued an orange alert for thundersquall activity, with wind speeds likely to reach 60-70 kilometers per hour over Delhi, Haryana, Chandigarh, and West Uttar Pradesh till tomorrow. Delhi-NCR today witnessed a sudden spell of intense weather, as heavy rainfall, dust storms, and strong winds swept across the region. According to IMD, the national capital recorded a minimum temperature of 26.8 degrees Celsius, while the maximum temperature is expected to settle around 38.4 degrees Celsius. The weather agency has forecast heavy rainfall conditions over Assam, Meghalaya, Interior Karnataka, Madhya Maharashtra, Odisha, Telangana, Sub-Himalayan West Bengal, and Sikkim for the next two to three days. The Met department further forecast thunderstorms accompanied by lightning and gusty winds over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Bihar, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Kerala, Mahe, Lakshadweep, Madhya Pradesh, Konkan, Goa Maharashtra, Punjab, and Uttarakhand till tomorrow. Similar weather conditions are expected to prevail over parts of the North Eastern region till 29th of this month.

Meanwhile, IMD said heatwave conditions are very likely to persist over Bihar, East Madhya Pradesh, East Uttar Pradesh, and Vidarbha during the next two to three days.

**<><>Ishani/1757 hrs**